


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 29-07-2023 సంపుటి : 04 సంచిక : 287 పేజీలు : 8 వెల : రూ 3-00

# రైతుల పట్ల ఎమ్మార్వో కు ఎందుకు వివక్షత

**సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న రైతులు, సిపిఐ నాయకులు**





పెద్దకడబూరు జూలై28: ౹విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం సిపిఐ , అదే రైతు అన్యాయానికి గురవుతున్నరని తెలిసి కూడా ఆ ఎమ్మార్వో ఎందుకు పేద రైతుల పట్ల వివక్షత చూపుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ఘాటుగా విరుచుకుపడ్డారు. శుక్రవారం సిపిఐ పెద్దకడబూరు మండల కార్యదర్శి వీరేష్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో భూమిలేని నిరుపేద రైతులు గత 30 ఏళ్లుగా సాగు చేసేవారని, గతంలో విధులు నిర్వహిస్తున్న మాజీ విఆర్ఓ మహబూబ్ పటేల్ బడభూ స్వామి దగ్గర అక్రమ సంపాదనకు లోబడి నకిలీ పట్టాలను అందజేయడంతో ఆ యజమాని ఆర్ఓఆర్, అడంగల్ పట్టాదారు పాస్ పుస్తకాన్ని తీసుకోవడం జరిగిందని చెప్పుకొచ్చారు. నాటి నుంచి నేటి వరకు అసైన్మెంట్ భూమిలో సాగు చేసుకుంటున్న నిరుపేద రైతులకు అండగా సిపిఐ పార్టీ నిలుస్తూ దశలవారీగా ఉద్యమాలు చేపడుతున్నామని, పెద్ద కడుబూరు తాసిల్దార్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అసైన్మెంట్ భూమి అసైన్మెంట్ కమిటీలో పొందుపరచలేదని నివేదిక జారీ చేసినప్పటికీ,ఆ నిరుపేద రైతులకు న్యాయం చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. పెద్దకడబూరు ఎస్సై బడా భూ యజమానితో చేతివాట తీసుకొని సెక్షన్ 145 విధించడం సిగ్గుచేటు అన్నారు. రైతులపై అక్రమంగా విధించిన సెక్షన్ 145ను ఎత్తివేయాలని, అసైన్మెంట్ భూమిలో సాగు చేసుకుంటున్నా నిరుపేద రైతులకు ఆర్ఓఆర్,అడంగల్ ఆన్లైన్లో ఎక్కించాలని కోరారు. అక్రమంగా నకిలీ డాక్యుమెంట్స్ తో పట్టాలను పొందిన ఆ బడభూయాజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ రైతుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యానికి గురవుతున్నారని డౌన్ డౌన్ సబ్ కలెక్టర్ అంటూ నినాదాలు హోరెత్తించారు. అనంతరం పరిపాలనాధికారి గోవింద్ సింగ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ జాఫర్ పటేల్ గోపాల్ తిక్కన్న నరసింహులు రెక్కల గిడ్డయ్య హయత్ పటేల్ కుమ్మరి చంద్ర రామాంజనేయులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వర్షాలు, వరదలపై
# సీఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్ష




తాడేపల్లి: రాష్ట్రంలోని వర్షాలు, వరదలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంవో అధికారులతో సమావేశం చేపట్టారు.గోదావరిలో వరద పెరుగుతుండడంతో అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నదీతీర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉంటూ ముంపు బాధితులకు బాసటగా నిలవాలని తెలిపారు. ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ జిల్లాల పరిస్థితులతోపాటు, భారీవర్షాలు కురుస్తున్న ఇతర ప్రాంతాల గురించి కూడా ముఖ్యమంత్రి ఆరాతీశారు. 42 మండలాల్లోని 458 గ్రామాలను అప్రమత్తం చేశామని సీఎం??కు అధికారులు వివరించారు. సహాయచర్యల్లో 3 ఔఆఖీఈ, 4 ూఆఖీఈ బృందాలు ఉన్నాయని తెలిపారు. గోదావరి నదికి ఆనుకుని ఉన్న జిల్లాల్లో ఇప్పటికే కంట్రోల్ రూమ్స్ పనిచేస్తున్నాయని, ముంపునకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో బోట్లు సహా సహాయక సిబ్బందిని సిద్ధంచేశామని అధికారులు తెలియ జేశారు. ఏలూరు జిల్లా కుకునూరు, వేలేరుపాడు సహా ఇతర మండలాల్లో ఇప్పటికే సహాయక శిబిరాలను తెరిచామని చెప్పారు.: ముంపు ప్రాంత ప్రజలను సహాయక శిబిరాలకు తరలించామని, మందులు సహా ఇతరత్రా అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచామని అధికారులు సీఎంకు వివరించారు. కోనసీమ జిల్లాలో 150 బోట్లను రెడీ ఉంచామన్న అధికారులు.. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలోని మూడు మండలాల్లో ముంపునకు ఆస్కారం ఉన్న గ్రామాల్లో అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.అయితే సహాయక శిబిరాల్లో ఎలాంటి కొరతా లేకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తాగునీరు సహా ఇతరత్రా సదుపాయాలు విషయంలో ఎక్కడా లోటు రాకూడదని అన్నారు. సహాయక చర్యల విషయంలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని, వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలి సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని, ఆ మేరకు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## పలు కార్యక్రమాలను సందర్శించిన ఎంపీడీఓ శ్రీనివాసరావు

పెద్దకడబూరు జూలై 28 :౧( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలంలోని ముచ్చిగిరి, మేకడోణ, కంబళదిన్నె, పెద్దకడబూరులలో పలు కార్యాలయాలను ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. ముచ్చిగిరిలో ఎంపీపీ స్కూల్ నూతన భవన నిర్మాణం స్లాబ్ ను పరిశీలించారు. పెద్దకడబూరులోని పోలీసు స్టేషన్ లో ఎస్ఐ మహేష్ కుమార్ కలిసి మొహరం వేడుకలు బందోబస్తుపై చర్చించారు. కంబళదిన్నెలో పారిశుద్ధ్యంపై సర్పంచుతో మాట్లాడి పలు సూచనలు చేసి పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు



## సమయ పాలన పాటించండి ఎంపిడీవో శ్రీ నివాసరావు



పెద్దకడబూరు జూలై 28: ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలం పరిధిలోని దోడ్డి మేకల గ్రామ సచివాలయం నుప్రభుత్వ నిబంధనల మేరకు సమయ పాలన పాటించాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామ సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. సమయానికి విధులకు హాజరై ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. విధి నిర్వహణలో క్షేత్ర స్థాయికి వెళ్లినట్లయితే మూమెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.


# గ్రానైట్ రంగాన్ని దెబ్బతీసిన జగన్



**విద్యుత్ ఛార్జీల పెంపుతో తీవ్ర భారం**
**జగన్ పాలనలో భయంతో బతుకున్న జనం**
**గ్రానైట్ పరిశ్రమల వారితో లోకేశ్ భేటీ**

ఒంగోలు,జూలై28 : జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని, విద్యుత్ ఛార్జీలు షాక్ కొడుతున్నాయని టిడిపి నేత లోకేశ్ అన్నారు. దోపిడీదార్లు, పేదలకి మధ్య యుద్ధం జరుగుతోందని, దోపిడీదారు జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలు బాధితులేనని అన్నారు. మైనింగ్ రంగంపై ఆధారపడిన వారు కూడా జగన్ బాధితులేనన్నారు. జగన్ పాలనలో జనం భయంతో బ్రతుకుతున్నారని, గ్రానైట్ పరిశ్రమపై రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది ఆధారపడి ఉన్నారని, అలాంటి రంగాన్ని జగన్ దెబ్బ కొట్టారన్నారు. జగన్ మైనింగ్ కంపెనీ కోసం రాష్ట్రంలో ఉన్న ఇతర అన్ని మైనింగ్ యజమానులను వేధిస్తున్నారని, గ్రానైట్‌ని ఇండస్ట్రీగా గుర్తించి రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చింది టీడీపీయేనన్నారు. టీడీపీ హయాంలో ఎప్పుడూ గ్రానైట్ పరిశ్రమను వేధించలేదన్నారు. జగన్ గ్రానైట్ పరిశ్రమను మోసం చేసి సంక్షోభంలోకి నెట్టేసారని విమర్శించారు. టీడీపీ హయాంలో రూ. 4 ఉన్న యూనిట్ విద్యుత్ ధర.. జగన్ పాలనలో రూ.7కు పెరిగిపోయిందని, కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి మమ్మల్ని మోసం చేసారన్నారు. 4 లక్షల మందికి ఉపాధిగా ఉన్న చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమను జగన్ నాశనం చేశారన్నారు. జగన్ పాలనలో 800 ఫ్యాక్టరీల్లో సగం మూతపడ్డాయని, గ్రానైట్ ఎక్స్ పోర్ట్ చెయ్యడానికి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. కృష్ణపట్నం పోర్టు అదానీకి ఇచ్చి ఇతర కంపెనీల కంటైనర్లు రాకుండా చెయ్యడం వలన ఎక్స్ పోర్ట్‌పై ఒక్కో కంపెనీకి రూ.60 వేలు అదనంగా ఖర్చు అవుతుందని వారు వాపోయారు. రాయల్టీ తగ్గిస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్... ఇప్పుడు వంద శాతం పెంచి మా పొట్ట కొట్టారన్నారు. మైనింగ్ యాజమాను లపై విపరీతమైన౹÷న్లు వేసి వేధిస్తున్నారని, గ్రానైట్ ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని ముఖ్యమంత్రి దెబ్బతీశారన్నారు. మరోవైపు ఓవర్ లోడ్ పేరుతో పోలీసులు వేధిస్తున్నారని, ఫైన్లు విపరీతంగా పెంచేశారని, రూ.2 వేలు ఉన్న ఓనర్ పెనాల్టీని జగన్ రూ.20 వేలు చేశారన్నారు. టన్నుపై వెయ్యి ఉన్న పెనాల్టీ జగన్ రెండు వేలు చేసారని, 400 లారీలు గతంలో తిరిగేవని, ఇప్పుడు కేవలం 40 లారీలు తిరిగే పరిస్థితి వచ్చిందని గ్రానైట్ రంగం ప్రతినిధులు లోకేష్‌కు తమ సమస్యలు చెప్పుకున్నారు. రాష్ట్రంలో జగన్ మైనింగ్ కంపెనీ తప్ప వేరే కంపెనీ ఉండకూడదనే ఉద్దేశంతో అందరినీ వేధిస్తున్నారని లోకేష్ అన్నారు. జీవో 42 తెచ్చి రాయల్టీని వంద శాతం పెంచారని, జీవో 65 తెచ్చి డెడ్ రెంట్‌ని 10 రెట్లు పెంచేసారన్నారు. సెక్యూరిటీ డిపాజిట్ 3 రెట్లు పెంచారని ఆరోపించారు. జీవో 90 తీసుకొచ్చి మైనింగ్ కంపల్సరీ పేరుతో ముందే పన్నులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ చీమకుర్తి వచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చారని, రాయల్టీ, కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు.

# పోలవరానికి జగనే శని.. అహంకారంతో ప్రాజెక్టును నాశనం చేశారు: చంద్రబాబు




మంగళగిరి: పోలవరం పూర్తయితే తెలుగు తల్లి ఆనందపడేదని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. స్వర్ణచతుర్భుజి స్ఫూర్తితో నదుల అనుసంధానం చేయాలని గతంలో వాజ్‌పేయీకి సూచించానని చెప్పారు.'పోలవరానికి జగనే శని' అంశంపై చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. ప్రమాణ స్వీకారం రోజే పోలవరం పనులను నిలిపేసిన ఘనత జగన్‌దని విమర్శించారు."పోలవరానికి జగనే శని. శని పోతే తప్ప ప్రాజెక్టు కల సాకారం కాదు. అహంకారంతో పోలవరంను నాశనం చేశారు. ఇది పూర్తయితే ఏపీలోని అన్ని ప్రాజెక్టులకు నీళ్లివ్వొచ్చు. 15 నెలలపాటు పోలవరం వద్ద నిర్మాణ సంస్థ లేకుండా చేశారు. కాంట్రాక్టర్‌ను మార్చొద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) చెప్పినా జగన్ వినలేదు. మా హయాంలో పోలవరానికి రూ.11,537 కోట్లు ఖర్చుపెట్టాం. జగన్ కేవలం రూ.4,611 కోట్లతో సరిపెట్టారు. నాడు పోలవరం పర్యాటక ప్రాంతంగా ఉండేది. నేడు నిషేధిత ప్రాంతంగా చేశారు.డయాఫ్రం వాల్ దెబ్బతింటే మమ్మల్ని విమర్శిస్తారా? వరదల వల్లే దెబ్బతిందని నిపుణుల కమిటీనే తేల్చింది. ప్రాజెక్టును చూడటానికి ఎందుకెళ్లకూడదు? అదేమైనా పాకిస్థానా? గైడ్ బండ్ కూడా కుంగడంతో పోలవరంలో ఇంకేం మిగిలింది? ఇన్ని తప్పిదాలు జరిగితే.. ఆంబోతు రంకెలేస్తారా? నిర్వాసితులకు ఎకరాకు రూ.19లక్షలు ఇస్తామన్న హామీ మరిచారు. పరిహారం ఇవ్వకపోగా లబ్ధిదారుల జాబితా మార్చి మోసం చేశారు. పేదల పొట్ట కొట్టి జగన్ తన పొట్ట పెంచుకుంటున్నారు. పేదలను దోచుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు'' అని చంద్రబాబు విమర్శించారు.

# ఇక విదేశాల్లో దేశీయ కంపెనీలు నేరుగా లిస్టింగ్: నిర్మలా సీతారామన్



ముంబయి: దేశీయ కంపెనీలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గుడ్‌న్యూస్ చెప్పారు. విదేశీ ఎక్స్ఛేంజీలు, అహ్మదాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఎఈూఅ)లో నేరుగా లిస్ట్ చేసుకునే వెసులుబాటును త్వరలో తీసుకొస్తున్నట్లు తెలిపారు.అంతర్జాతీయ మార్కెట్లలోని వివిధ ఎక్స్ఛేంజీల్లో భారత కంపెనీలు నేరుగా లిస్ట్ అవ్వడం వల్ల ఆయా కంపెనీలకు విదేశీ నిధులు పొందేందుకు వీలు పడుతుంది. వాస్తవానికి 2020 మే నెలలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొవిడ్ రిలీఫ్ ప్యాకేజీలో భాగంగా దీనికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కానీ, నిబంధనలను మాత్రం నోటిఫై చేయలేదు. త్వరలోనే దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.నిర్మలా సీతారామన్ మాట్లాడారు.విదేశీ గడ్డపై దేశీయ కంపెనీల సెక్యూరిటీలను నేరుగా లిస్టింగ్ చేసే సదుపాయం త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నామని నిర్మలా సీతారామన్ చెప్పారు.

# సంపాదకీయం

శనివారం 29-07-2023

## ఉద్యోగుల పాలిట ఏఐ గండం

భారతదేశంలో ఎక్కువమందికి ఉపాధి కల్పించే రంగాల్లో ఒకటి 'ఐటీ' అని అందరికి తెలుసు. ప్రతి సంవత్సరం లెక్కకు మించిన ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తోంది. అలాంటి ఐటీ రంగం ఇప్పుడు రిక్రూట్‌మెంట్స్ జరపకపోగా.. ఉన్న ఉద్యోగులను కూడా తొలగిస్తుంది.కొన్ని నివేదికల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మన దేశంలోని టాప్ 10 దిగ్గజ కంపెనీల ఉద్యోగుల సంఖ్య 21,327కి పడిపోయినట్లు సమాచారం. గత సంవత్సరం ఇదే సమయంలో ఈ కంపెనీలలోని ఉద్యోగుల సంఖ్య 69,634 కావడం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే ఎంతమంది తగ్గారో స్పష్టంగా తెలుస్తోంది.టాప్ 10 కంపెనీలలో ఆరు కంపెనీల ఉద్యోగుల సంఖ్య తగ్గింది, కాగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్, పెర్సిస్టెంట్, కోఫోర్ట్ వంటి నాలుగు కంపెనీలు మాత్రం కొంతవరకు నియామకాలను చేపట్టి ఉద్యోగుల సంఖ్యను పెంచింది. మొత్తం మీద చాలా కంపెనీలు కొత్త వారిని చేర్చుకోవడం కంటే కూడా ఉన్న వారి నైపుణ్యాలనే మెరుగుపరిచేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.కరోనా మహమ్మారి భారతదేశంలో విజృంభించినప్పటి నుంచి ఉద్యోగుల జీవితాలు తలకిందులైపోయాయి. కొన్ని కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆప్షన్ అందించగా.. మరి కొన్ని కంపెనీలు ఉద్యోగులనే తొలగించింది. ఆ ప్రభావం ఇప్పటికి కూడా చాలా వరకు ఉద్యోగుల మీద ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.తొలగింపు నియామకాలు అలా ఉంచితే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగుల పాలిట ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ గండంగా మారింది. ఇప్పటికే చాలా కంపెనీలు కృత్రిమ మేధను ఉపయోగిస్తూ.. ఎంప్లాయిస్ సంఖ్యను తగ్గిస్తోంది. భవిష్యత్తులో కూడా క్రమంగా ఇదే జరిగితే ఉద్యోగుల సంఖ్య భారీగా క్షిణించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరో వైపు సలేమీ చేయకుండా ఉండే కన్నా, ఆలస్యంగానైనా కళ్ళు తెరిచి ఆచరణలోకి దిగడం మంచిదే! కృత్రిమమేధ (ఏఐ)ను నియంత్రించడానికి చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన అలాంటిదే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా అథారిటీ ఆఫ్ ఇండియా పేర ఒక సంస్థను నెలకొల్పాలంటూ భారత టెలికామ్ నియంత్రణ ప్రాధికార సంస్థ (ట్రాయ్) చేసిన తాజా సిఫార్సు స్వాగతించాల్సిన అంశం.టెలికామే కాక బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సేవలు, రవాణా, విద్య, వ్యవసాయం లాంటి అనేక రంగాలపై ఏఐ అమితమైన ప్రభావం చూపుతున్న విషయాన్ని ఇప్పటికైనా గుర్తించి, సమగ్రమైన నియంత్రణకు సమకట్టడం సరైన చర్య. ట్రాయ్ ప్రతిపాదించిన నియంత్రణ సంస్థ ఏఐ సంబంధిత రంగాలన్నిటికీ సలహా దారుగా, నియంత్రణకర్తగా వ్యవహరి స్తుంది.సాంకేతిక సంస్థలు మాత్రం తమ నియంత్రణకు మరిన్ని చట్టాల ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి. ఏఐ కోసం స్వతంత్ర చట్టబద్ధ సంస్థను పెట్టాలన్న ట్రాయ్ సిఫార్సుపై తీవ్రంగా స్పందిస్తు న్నాయి. అయితే, సాంకేతికతతో వచ్చే లాభాలను స్వీకరిస్తూనే, జరిగే హానిని కూడా గుర్తించి, సమతూకం సాధించడం అవసరం. ప్రపంచవ్యాప్తంగా పాల కుల ముందున్న సవాలు ఇది.5జీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) లాంటి సాంకేతికతలు ఏఐతో ముడిపడ్డాయి. వీటికి విడివిడి విధానాలతో లాభం లేదు. అన్నిటినీ సమన్వయపరిచే సమగ్రమైనది అవసరం. ట్రాయ్ తన 141 పేజీల నివేదికలో ఆ మాటే ప్రస్తావించి, తాజా సిఫార్సు చేసింది. నూతన సాంకేతిక ఆవిష్కరణలు శరవేగంతో వస్తుంటే, మన విధాన నిర్ణేతలు ఎంతో వెనుకబడి ఉన్నారు.రెండు దశాబ్దాల క్రితం ఆరంభమైన ఆన్‌లైన్ వేదికలకు సైతం నేటికీ సరైన నియంత్రణ వ్యవస్థ లేని దేశం మనది. 1998లో వచ్చిన గూగుల్, 2004లో ఆరంభమైన ఫేస్‌బుక్ లాంటివి ఇప్పటికీ వినియోగదారుల డేటాను యథేచ్ఛగా వాడుకుంటూ, లాభాలు మూట గట్టుకుంటున్నాయి. దాన్ని నియంత్రించడానికి ఉద్దేశించిన వ్యక్తిగత సమాచార భద్రత బిల్లు వగైరాలను దేశం దీర్ఘకాలంగా చర్చిస్తూనే ఉంది.నియంత్రణ లేక సామాజిక మాధ్యమ వేదికలు యూజర్ల డేటాను తస్కరిస్తూనే ఉన్నాయి. కొన్ని వేదికలు వేధింపులనూ, విద్వేషాలనూ రాజేస్తున్నాయి. ఏఐ ఆవిర్భావంతో డేటా దుర్విని యోగం ఎల్లలు దాటిందనే అనుమానం తలెత్తింది. వ్యక్తిగత గోప్యతే కాదు... ఆర్థికవ్యవస్థ పైనా ప్రభావం చూపే పరిస్థితి. ఏఐ నియంత్రణకు స్వతంత్ర వ్యవస్థ ఆలోచనను ఈ నేపథ్యం నుంచి చూడాలి. గత నవంబర్‌లో ఓపెన్ ఏఐ సంస్థ తన ఛాట్‌బాట్ అయిన 'ఛాట్ జీపీటీ'ని విడుదల చేసినప్పటి నుంచి ఏఐ పట్ల ఉత్సాహం ఎంత ఉందో, ఆందోళనా అంతే ఉంది. ఛాట్ జీపీటీ లాంటి నమూనాల రూపకల్పనపై 6 నెలల మారటోరియం విధించాలని ఎలాన్ మస్క్ లాంటి నిపుణులు సైతం అనడం గమనార్హం. వివిధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి, మానవకృషికి కొత్త మార్గాలు తెరిచి, మామూలు పనుల్ని సైతం సృజనాత్మకంగా చేయడానికి ఏఐ ఉపయుక్తమే.కానీ మనుషుల కృత్రిమ రూపాల తయారీ, తప్పుడు సమాచార వ్యాప్తి సహా ప్రమాదాలున్నాయి. ఏఐని అణ్వస్త్రపోరుతో పోలుస్తూ, మానవజాతి మనుగడకే ప్రమాదకారి అంటున్న శాస్త్రవేత్తలూ లేకపోలేదు. అందుకే, ఏఐని విశృంఖలంగా వదిలేయరాదన్నది నిపుణులు, పాలకుల ఏకాభిప్రాయం.

# మణిపూర్ లో ఘటన అదుపుచేయలేని మోడీ,షాలు రాజీనామా చేయాలి



కర్నూలు, జులై 28విభారె న్యూస్ : కలెక్టరేట్ కార్యాలయంవద్ద ధర్నామణిపూర్ లో జరిగే హింసకాండను అదుపుచేయలేని మోడీ,షాలు తక్షణవే బాధ్యత వహించి రాజీనామా చేయాలనీ కర్నూలు ముస్లిం,మైనారిటీలు డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కర్నూలు ముస్లిం జెఏసి జిల్లా కన్వీనర్ ఎస్.అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో 350 మందితో ధర్నా కార్యక్రమం చేప ట్టారు.ధర్నాకు కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఏ.హాఫిజ్ ఖాన్,సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్,బిసి,ఎస్ సి,ఎస్ టి, మైనారిటీ ఐక్య వేదిక వ్యవస్థాపకులు పట్నం రాజేశ్వరి,బిసి,ఎస్ సి,ఎస్ టి, మైనారిటీ నాయకులు శేషఫణిలు హాజరై తమ సంపూర్ణ మద్దతు తెలియచేసి మాట్లాడారు.లౌకిక దేశంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం పట్ల వారు తీవ్రఆగ్రహం చెందారు.బీజేపీ మత రాజకీయాలతో అల్లకల్లోలం చేస్తుందని ఆవేదన చెందారు.గత నాలుగు నెలలుగా వివిధ వర్గాల మధ్య ఘర్షణలు,పేద ప్రజలకు రక్షణ లేని పరిస్థితులు,వృద్ధులను,స్త్రీలను,చిన్న బిడ్డలకు రక్షణ కొరవడింది.మే,4వ తేదీన మణిపూర్ రాష్ట్రంలో ఒక తెగకు చెందిన ఇద్దరు స్త్రీలను నగ్నంగా నిడిరోడ్డు మీద నడిపించుకుంటూ తీసుకెళ్లి సామూహిక అత్యాచారం చేసిన సంఘటన

### కేంద్రప్రభుత్వానికి ముస్లిం మైనారిటీలు హెచ్చరిక ఎమ్మెల్యే ఎం.ఏ.హాఫీజ్ ఖాన్ ను నిలదీసిన ముస్లిం మైనార్టీలు సిపిఎం నాయకులు

భారతదేశాన్ని యావత్ ప్రపంచాన్నే కలవరపరిచిందని అన్నారు.ఈ ఘటనలో తండ్రి,కుమారుడ్ని హత్యగావించారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొని భారత విజయానికి కారకులైన సైనికుని భార్య 80సంవత్సరాల వృద్ధురాలిని అనాగరికంగా చంపడం హేయమైన చర్య అంటూ మండిపడ్డారు.కుకి తెగకు చెందిన ఒక మహిళ తలను నరికి వెదురు కర్రకు వేలాడదీశారు.పై సంఘటనలు భారతదేశంలోని 140కోట్ల ప్రజలు సిగ్గుపడేలా చేశాయన్నారు.గిరిజన మహిళలపై జరిగిన అత్యాచారాలు పత్రికల్లో,ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురించినా కూడా జాతీయ మహిళా కమిషన్,రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం నేరస్తులపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయని అన్నారు.సాయుధ ముఠాలు,చొరబాటు శక్తులు, అత్యాధునికమైన ఆయుధాలతో గ్రామాలను ముట్టడి చేసి "ఇళ్ళ నుంచి ప్రజలను అడవుల వరకు తరిమేసి ఇళ్లను తగల పెట్టిన సంఘటనలు ఎన్నో జరుగుతున్నప్పటికీ పరిపాలన యంత్రాంగం మౌనంగా ఉండటం బాధాకరం అని ఆవేదన చెందారు.తక్షణమే మణిపూర్ ప్రభుత్వాన్ని బర్త్ రఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు.క్రైస్తవ మైనారిటీల చర్చిలను,ఇళ్లను,పాఠశాలలను తగలబెట్టి భయాందోళనలకు గురిచేయడం శోచనీయం అని పేర్కొన్నారు.వందల మంది క్రైస్తవులను చంపివేశారు.వేల కొలది కుటుంబాలు నిరాశ్రయులయ్యారు.ఈ సంఘటనలు క్రైస్తవులు,మైనారిటీలకు భారతదేశంలో రక్షణ ఉందా.? అన్న సందేహాన్ని లేవనెత్తాయని ఆరోపించారు.ఇలాంటి వైశాచిక సంఘటనలు మణిపూర్ రాష్ట్రంలో జరిగిన కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు మౌనంగా ఉండటం శోచనీయం ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపాలన యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని పార్టీలకు,కుల మతాలకు అతీతంగా ప్రజలకు రక్షణ కల్పించాలని ముస్లిం సమాజం డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మౌలానా అబ్దుల్ జబ్బార్, జిలాని బై,ఖాజా షా వలి,జహంగీర్,అబ్దుల్ రహిమాన్,అవాజ్ నాయకులు షరీఫ్,ముస్లిం,మైనారిటీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఎం.ఏ. హాఫీజ్ ఖాన్ ను నిలదీసిన ముస్లిం మైనార్టీలు సిపిఎం నాయకులు...ధర్నాకు హాజరైన ఎమ్మెల్యే ఎం.ఏ. హాఫీజ్ ఖాన్ కు నిరసన సెగ తగిలింది.సిపిఎం నాయకులు,ముస్లింలు నిలదీశారు.పార్లమెంట్ లో వైసీపీ రాజ్య సభ సభ్యులు బీజేపీకి మద్దతు తెలియచేస్తున్న నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వం తరుపున మీరు ఎలా ముస్లింలకు మద్దతు ఇస్తారని ప్రశ్నించారు.దీంతో హాఫీజ్ ఖాన్ వివరణ ఇస్తూ...పార్టీ ఆదేశాలను పక్కనెట్టి ముస్లిం సమాజం కోసం క్రైస్తవులు ఎన్. కె. జయన్న, జోహారాపురం కిరణ్ మహిళ నాయకురాలు పట్నం రాజేశ్వరి పాటుపడతానని తెలిపారు.

## రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి ఏఐవైఎఫ్




కర్నూలు, జులై 28విభారె న్యూస్ : కర్నూల్ నగరంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ఎదురుగా ఉన్న రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్ పై, వారితో కుమ్మక్కై పేషెంట్లను రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్ లోనే టెస్టు చేయించుకోవాలని చెబుతున్న కొంతమంది డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు శుక్రవారం నాడు ఏఐవైఎఫ్ నాయకుల బృందం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ వార్డులు, క్యాజువాలిటీ, ను సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు , నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బిసన్న , నగర నాయకులు చంటి,హుస్సేన్ భాషలు ఉన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏ వార్డు వెళ్లిన అధిక సంఖ్యలో పేషెంట్ల దగ్గర రాయలసీమ డయకోస్నిక్ సెంటర్లకు సంబంధించిన రిపోర్టులే దర్శనమిస్తున్నాయని ముఖ్యంగా గైనిక్ వార్డులో అయితే డాక్టర్లు మరీ నొక్కి రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్లోని టెస్టులు చేయించుకోవాలని చెప్పడమే కాకుండా మరి ఇతర డైయాగ్నోష్టిక్స్ సెంటర్ టెస్టులు చేయించుకొచ్చిన తిరిగి మరి రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ పంపిస్తున్నారని పేషంట్ బంధువులు వాపోయారని వారు తెలియజేశారు రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్ మేనేజ్మెంట్ కొంతమంది డాక్టర్లతో కుమ్మక్కై వారి సెంటర్ కు సంబంధించిన శాంపిల్ కలెక్షన్ బాయ్ లనే ప్రభుత్వ సర్వజన వైద్యశాలలకు పంపించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా శాంపిల్స్ సేకరిస్తున్న హాస్పిటల్ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు గతంలో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ప్రవేట్ వ్యక్తులు శాంపిల్స్ సేకరిస్తున్న సందర్భంలో హాస్పటల్ సూపరిండెంట్ దృష్టికి తీసుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోకపోవడం ప్రైవేటు డయాగ్నొస్టిక్ సెంటర్స్ యాజమాన్యాలు మరింత బరితెగించి స్వేచ్ఛగా హాస్పిటల్ లో శాంపిల్స్ సేకరిస్తున్నారని ఇది కొంతమంది హాస్పిటల్ అధికారుల ప్రోత్బలంతోనే జరుగుతుందని వారు పేర్కొన్నారు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెబుతా ఉంటే ప్రభుత్వ హాస్పిటల్లో చాలామంది వైద్యులు వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కొత్త కొత్త ప్రయోగాలు చేసి ప్రజలకు మెరుగైన శస్త్ర చికిత్సలు చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతూ రాష్ట్రంలోని అగ్రగామి హాస్పటల్ గా కర్నూల్ ప్రభుత్వ ఆస్పటల్ నిలువుతా ఉంటే కొంతమంది అవినీతిపరులైన అధికారుల వల్ల ప్రవేట్ దయాగ్నొస్టిక్ సెంటర్ లతో కుమ్మక్కైన వారి వల్ల వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన పేద ప్రజలు వైద్య పరీక్షల కోసం వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా హాస్పటల్ సూపర్డెంట్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ స్పందించి, రాయలసీమ దయాగ్నొస్టిక్ సెంటర్ లకి సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి హాస్పటల్ పేషెంట్ నుండి శాంపిల్స్ కలెక్షన్ చేస్తున్న రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ సెంటర్లు సీజ్ చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

## విమానాశ్రయ భద్రత, పరిశుభ్రతపై జిల్లా కలెక్టర్,ఎస్పీ సమీక్ష.

కర్నూలు(కలెక్టరేట్) జూలై 28 విభారె న్యూస్.ఓర్వకల్లు విమానాశ్రయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి.విమానాశ్రయము భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోండి.ఏరోడ్రోమ్ కమిటీ, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్. ఓర్వకల్లు విమానాశ్రయం పరిసరాల్లో ఎటువంటి చెత్త, చెదారాలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు విమానాశ్రయ భద్రతకు కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన విమానాశ్రయ పర్యావరణ నిర్వహణ కమిటీలో అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఓర్వకల్లు విమానాశ్రయ సమావేశ మందిరం నందు ఏరోడ్రోమ్ కమిటీ, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పాల్గొన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరగవలసిన విమానాశ్రయ పర్యావరణ నిర్వహణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ విమానాల రాకపోకలకు 10 కిలోమీటర్ల దూరం విమానాశ్రయ పరిసరాలు అనుకూలంగా ఉండాలన్నారు. అందుకు గాను 10 కిలోమీటర్ల మేరకు విమానాశ్రయ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉంచుకోవాలన్నారు. సదరు అంశాలను పరిగణలోకి తీసుకొని విమానాశ్రయ పరిసరాలు చెత్తా, చెదారం లేకుండా, పశువులు, పక్షులు ఆకర్షింపబడకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విమానాశ్రయ పరిసరాల్లో ఏ సంస్థ లేదా వ్యక్తుల వలన చెత్తా,చెదారాలు, పశువుల మాంసము,కోళ్ల మాంసపు కళేబరాల వ్యర్థాలు చేరకుండా చర్యలు తీసుకోవాలని ఈఓపిఆర్డి, ఎంపిడిఓ, డిపిఓ లను కలెక్టర్ ఆదేశించారు.ఎవరైనా చెత్తాచెదారాలు వేస్తున్నట్లయితే వారికి నోటీసులు ఇచ్చి పెనాల్టీలు వేయాల్సిందిగా ఆదేశించారు. విమానాశ్రయంలో వృక్షాల ఆకులు, మిగిలిపోయిన ఆహార పదార్థాల వలన వచ్చే చెత్తలను ఎరువుగా మార్చుకోవటానికి, ఇతరత్రా వచ్చే అన్ని చెత్తలను వివిధ రకాలుగా వేరుచేసి వాటిని దూరంగా తరలించే విధంగా వారికి శిక్షణ ఇప్పించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కర్నూలు, డిపిఓ ని కలెక్టర్ ఆదేశించారు.విమానాశ్రయ పరిసరాల్లో మైనింగ్ వల్ల దుమ్ము, ధూళి, రాకుండా మైనింగ్ నిమిత్తం పేలుళ్లు జరపకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ శాఖ వారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ చర్యలు అతిక్రమించిన వారికి పెనాల్టీ విధించాలని కూడా ఆదేశించినారు. విమానాశ్రయ పరిసరాల్లో ఎన్ఆర్ఈజిఎస్ క్రింద పనులు చేపట్టి పరిసరాలని శుభ్రంగా అందంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు ఎంపిడిఓను కలెక్టర్ ఆదేశించారు. విమానాశ్రయ అవసరం నిమిత్తం ఇంకా 36 ఎకరాల స్థలము కేటాయింపు పెండింగ్లో ఉందని డైరెక్టర్ తెలుపగా వెంటనే వారికి స్థలం కేటాయించాలని ఓర్వకల్లు తహసిల్దార్ ని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా విమానాశ్రయ భద్రతపై పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసుకుని విమానాశ్రయ భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కర్నూలు ఎస్పీ జి. కృష్ణకాంత్ కు కలెక్టర్ సూచించారు.గత 2021 సంవత్సరం నుండి 2023 జూన్ వరకు దాదాపు 80,312 మంది ప్రయాణికులు ఈ విమానాశ్రయాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ఈ విమానాశ్రయ భద్రతకు ప్రతిరోజు బాంబు స్క్వాడ్ తనిఖీలు, బాంబు డిటెక్షన్ మరియు నిర్వీర్యము వంటి చర్యలు, అగ్నిమాపక శకటాల ద్వారా నిరంతర మాక్ డ్రిల్స్ నిర్వహించుకుంటూ విమానాశ్రయాన్ని సురక్షితంగా ఉంచాలని విమానాశ్రయ డైరెక్టర్, సిబ్బందిని ఆదేశించినారు. అనంతరం విమానాశ్రయ ఎయిర్ క్రాష్ ఫైర్ టెండర్ (అగ్నిమాపక శకటం) లో కలెక్టర్, ఎస్పీ, డైరెక్టర్ విమానాశ్రయ రన్వే మరియు విమానాశ్రయం బౌండరీ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సమావేశంలో కర్నూలు ఎస్పీ కృష్ణకాంత్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భార్గవ తేజ, విమానాశ్రయ డైరెక్టర్ విద్యాసాగర్, విమానాశ్రయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కృష్ణయ్య, మధుసూదన్ డిసిఐఓ, డిడి మైన్స్ రాజశేఖర్, డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, డిపిఓ నాగరాజు నాయుడు, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, ఏపీయఎస్పీ డీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, ఓర్వకల్లు తహసిల్దారు, ఓర్వకల్లు ఎంపిడిఓ, ఇండిగో విమాన సంస్థ ప్రతినిధులు గ్రౌండ్ కంట్రోల్ విభాగము వారు స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ మొదలగు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



## పెద్దకడబూరు మండలంలోని శాంతిర్యాలీని జయప్రదం చేయండి



పెద్దకడబూరు జూలై 28: ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలంలోని మండల పరిసర ప్రాంతాలలో ఉన్న క్రైస్తవ సంఘులు మణిపూర్ రాష్ట్రంలో జరిగిన దుర్ఘటనను ఖండిస్తూ శాంతి యుత ర్యాలీ తేది: 31-7-2023 సోమవారం ఉదయం 10 గంటలకు స్థలం: పెద్దకడబూరు సబ్ స్టేషను నుండి మండల తహశీల్దారు కార్యాలయం వరకు శాంతి ర్యాలి మన దేశములోని మణిపూర్ రాష్ట్రములో ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు మన అందరినీ ఎంతగానో కలచివేస్తున్నవి. స్త్రీల మీద జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, మానభంగాలు మరియు పిల్లలు, వృద్ధులపై జరుగుతున్న మారణ హో?మాలు వీడియో క్లిప్పింగుల ద్వారా సోషల్ మీడియా ద్వారా మనం చూస్తున్నాము మరియు వార్తాపత్రికల ద్వారా తెలుసుకుంటున్నాము. బాధితులకు ఇంతవరకు ఎటువంటి న్యాయం జరగక " హింస విస్తరిస్తున్న కారణంగా మనమందరము ఈ శాంతి ర్యాలీ ద్వారా ।ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తూ బాధితులకు న్యాయం జరిగించడానికి । కదలిరావాలని పిలుపునిస్తున్నాము. కావున మన పెద్దకడబూరు మండలంలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రతి దళిత క్రైస్తవ సంఘలన్నియు కదిలిరావలని పిలుపునిస్తూ ఇట్లుఓఅఖఅ ప్రెసిండెట్ ఖీవల ముత్తు మనోహర్ బాబు గారువైయస్ ప్రెసిడెంట్ స్వామిదాసు సెక్రటరీ సామేల్ జాయింట్ సెక్రటరీ ప్రేమ కుమార్ట్రెజరర్ యం. జయపాల్ పాస్టర్స్ కోరడమైనది.

# మణిపూర్ లో జరిగే హింసకాండను అదుపుచేయాలి



కర్నూలు, జులై 28విభారె న్యూస్ :కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3500 మందితో ధర్నాలో పాల్గొనడం జరిగింది మణిపూర్ లో జరిగే హింసకాండను అదుపుచేయాలని,మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలని,శాంతి నెలకొల్పి, మానవులంతా ఒక్కటే అనే నినాదంతో పాలన సాగించాలని కేంద్రప్రభుత్వానికి కర్నూలు క్రైస్తవ సమాజం హెచ్చరిక చేసింది.ఈ మేరకు కర్నూలు క్రైస్తవ సమాజం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని కోల్స్ కళాశాల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమానికి వైసీపీ,బిఎస్ పి,ఇతర ప్రజా సంఘాలు కెవిపిఎస్,బిసి,ఎస్ సి,ఎస్టీ,మైనారిటీ ఐక్య వేదికలు తమ సంపూర్ణ మద్దతు తెలియచేశాయి.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్ రెడ్డి,వైసీపీ నాయకులు అహమ్మద్ అలీఖాన్, బిఎస్ పి జిల్లా ఇంచార్జి అరుణ్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్ లో జరుగుతున్న పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవలని కోరారు.లౌకిక దేశంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం పట్ల వారు తీవ్రఆగ్రహం చెందారు.కెవిపిఎస్ ఆనంద్ బాబు,బిసి,ఎస్ సి,ఎస్టీ,మైనారిటీ ఐక్య వేదిక పట్నం రాజేశ్వరిలు మాట్లాడుతూ దేశంలో బీజేపీ మత రాజకీయాలతో అల్లకల్లోలం చేస్తుందని ఆవేదన చెందారు.గత నాలుగు నెలలుగా వివిధ వర్గాల మధ్య ఘర్షణలు,పేద ప్రజలకు రక్షణ లేని పరిస్థితులు, వృద్ధులను,స్త్రీలను,చిన్న బిడ్డలకు రక్షణ కొరవడింది.మే,4వ తేదీన మణిపూర్ రాష్ట్రంలో ఒక తెగకు చెందిన ఇద్దరు స్త్రీలను నగ్నంగా నిడిరోడ్డు మీద నడిపించుకుంటూ తీసుకెళ్లి సామూహిక

**మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలి**

**శాంతి నెలకొల్పాలిమానవులంతా ఒక్కటే అనే నినాదంతో పాలన సాగించాలి**

**కేంద్రప్రభుత్వానికి కర్నూలు క్రైస్తవ సమాజం హెచ్చరిక**

**కొల్స్ కళాశాల నుండి భారీ ర్యాలీ,**



అత్యాచారం చేసిన సంఘటన భారతదేశాన్ని యావత్ ప్రపంచాన్నే కలవరపరిచిందని అన్నారు.ఈ ఘటనలో తండ్రి,కుమారుడ్ని హత్యగావించారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొని భారత విజయానికి కారకులైన సైనికుని భార్య 80సంవత్సరాల వృద్ధురాలిని అనాగరికంగా చంపడం హేయమైన చర్య అంటూ మండిపడ్డారు.కుకి తెగకు చెందిన ఒక మహిళ తలను నరికి వెదురు కర్తకు వేలాడదీశారు.పై సంఘటనలు భారతదేశంలోని 140కోట్ల ప్రజలు సిగ్గుపడేలా చేశాయన్నారు.గిరిజన మహిళలపై జరిగిన అత్యాచారాలు పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురిం చినా కూడా జాతీయ మహిళా కమిషన్,రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం నేరస్తులపై చర్యలు తీసుకోవడంలో విఫలమ య్యాయని అన్నారు.సాయుధ ముఠాలు,చొర బాటు శక్తులు, అత్యాధునికమైన ఆయుధాలతో గ్రామాలను ముట్టడి చేసి “ఇళ్ళ నుంచి ప్రజలను అడవుల వరకు తరిమేసి ఇళ్లను తగల పెట్టిన సంఘ టనలు ఎన్నో జరుగుతున్నప్పటికీ పరిపాలన యంత్రాంగం మౌనంగా ఉండటం బాధాకరం అని ఆవేదన చెందారు.తక్షణమే మణిపూర్ ప్రభుత్వాన్ని బర్త్ రఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు.క్రైస్తవ మైనారిటీల చర్చిలను,ఇళ్లను,పాఠశాలలను తగలబెట్టి భయాందోళనలకు గురిచేయడం శోచనీయం అని పేర్కొన్నారు.వందల మంది క్రైస్తవులను చంపివేశారు.వేల కొలది కుటుంబాలు నిరాశ్రయుల య్యారు.ఈ సంఘటనలు కర్నూలు క్రైస్తవ సమాజాన్ని కలవరపరి చాయి.క్రైస్తవ మైనారిటీలకు భారతదేశంలో రక్షణ ఉందా.? అన్న సందేహాన్ని లేవనెత్తాయని ఆరోపించారు. ఇలాంటి వైశాచిక సంఘటనలు మణిపూర్ రాష్ట్రంలో జరిగిన కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు మౌనంగా ఉండటం శోచనీయం ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలన యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని పార్టీలకు,కుల మతాలకు అతీతంగా ప్రజలకు రక్షణ కల్పించాలని, కర్నూలు క్రైస్తవ సమాజం డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవ పాంతోనాప్ చౌరప్ప, పాస్టర్ సునీల్ వెతపూడి, బ్రో.బి.జాషువా డానియేలు,రెవ ఎస్.జయకాంత్,రెవ కె. జె.విజయ్ కుమార్,బ్రో.బి.జాన్ విల్సన్ పాల్,రెవ.సిహెచ్ అచఖానాజ్,రెవ.జెట్టి ప్రభు,జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున క్రైస్తవ సమాజం పాల్గొంది. బహుజన సామాజిక పార్టీ కర్నూలు ఇంచార్జ్ అరుణ్ కుమార్ మరియు అసెంబ్లీ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో రైతులకు కాసుల పంట

తిరుపతి, జూలై 28, (న్యూస్ పల్స్) గత కొద్ది రోజులుగా దేశంలో టమోటా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.. సామాన్యులు, మధ్య తరగతి కుటుంబాలు టమోటాలను కొనాలంటేనే భయ పడి పోతున్నారు. అయితే భూమిని నమ్ముకున్న రైతుకి అనూహ్య రీతిలో అదృష్టం వరించింది..



టమోటాల పంట సాగు చేసిన ఓ రైతు మూడు కోట్ల రూపాయలను సంపాదించాడు. వ్యవసాయంపై పెట్టుబడి ఎంతో మంది రైతులు వలసలు వెళ్ళిన ఘటనతో పాటుగా, ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి. ఇలాంటి సమయంలో చిత్తూరు జిల్లాలోని పడమటి ప్రాంతాల రైతులు టమోటా పంటపై ఆధారపడి పంటను సాగు చేశారు. సీజన్ మొదట్లో టమోటాకు సరైన గిట్టు బాటు ధర లేక చాలా మంది రైతులు అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈ సమయంలో ఎవరూ ఊహించని రీతిలో దేశ వ్యాప్తంగా టమోటాకు అధిక రావడంతో ఒక్క సారిగా టమోటా రైతులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో ఇన్నాళ్ళు అప్పులు చేసి బ్రతుకు జీవుడా అంటూ బ్రతుకును సాగించిన రైతులు జోబులు గలగల మంటున్నాయి.టమాటా అధికంగా సాగయ్యే చిత్తూరు జిల్లా, సోమల మండలం, కరకమంద గ్రామానికి చెందిన చజద్రమౌళి రైతు కుటుంబం కేవలం నెల రోజుల వ్యవధిలోనే రూ.3 కోట్ల ఆదాయం పొందింది.. వేసవి అనంతరం వచ్చే పంటకు మంచి ధర వస్తుందని గుర్తించిన ఆ కుటుంబం పలు మార్లు టమోటా పంట నష్టాలు రుచి చూసిన పట్టు విడవకుండా తిరిగి అదే పంటను ఎన్నుకున్నారు.. ఏప్రిల్ లో మొక్కలు నాటి జూన్ నాటికి దిగుబడి ప్రారంభమయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో సాహూ రకం టమాటా మొక్కలు 22 ఎకరాల్లో నాటారు. కట్టెసాగు విధానంలో మల్చింగ్, సూక్ష్మ సేద్య పద్ధతులు పాటించారు.జూన్ చివరిలో దిగుబడి మొదలైంది. దిగుబడిని జిల్లాకు దగ్గరగా ఉండే కర్ణాటకలోని కోలార్ మార్కెట్ విక్రయించారు.. వేలం పాటలో 15 కిలోల పెట్టె ధర రూ. వెయ్యి నుంచి రూ. 1500 మధ్య పలికింది.. ఇప్పటి వరకు 40వేల పెట్టెలు విక్రయించగా రూ.4 కోట్లు ఆదాయం వచ్చినట్లు రైతు తెలిపారు. అందులో ఎకరాకు రూ.3 లక్షల చొప్పున పెట్టుబడి 22 ఎకరాలకు రూ.70 లక్షలు, కమిషన్ రూ.20 లక్షలు, రవాణా ఖర్చులు రూ. 10 లక్షలు పోనూ రూ.3 కోట్ల ఆదాయం వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు..గత కొద్ది రోజులుగా దేశ వ్యాప్తంగా టమోటా ధరలు మండుతున్నాయి.. దేశంలో అతిపెద్ద టమోటా మార్కెట్ లో ఒక్కటైనా మదనపల్లె టమోటా మర్కెట్ యార్డ్ నుండి వివిధ రాష్ట్రాలకు ప్రతి నిత్యం టమోటా ఎగుమతి జరుగుతుంటుంది.. ఒక్కసారిగా టమోటా ధర అధికంగా కావడంతో టమోటా రైతులు సంతోషానికి హద్దులు లేవు.. ఇక శుక్రవారం రోజులన మదనపల్లె మార్కెట్ యార్డ్ లో కిలో టమోటా 165 రూపాయలుగా పలికింది.. మరో నెల రోజుల వరకూ టమోటా ధర ఇలానే కొనసాగే అవకాశం ఉందని చెబుతున్నారు.

# ధవలేశ్వరం వద్ద గోదావరి ఉగ్రరూపం

## వరదతో ఆందోళనలో లంకగ్రామాల ప్రజలు

రాజమహేంద్రవరం,జూలై28(ఆర్ఎన్ఎ):గోదావరి ఉగ్రరూపం దాల్చింది. లంకలను చుట్టిముట్టింది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం భద్రాచలం వద్ద 46.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 14.50 అడుగులు నమోదైంది. కాటన్ బ్యారేజీకి చెందిన 175 గేట్లను పైకి లేపి 13:57,790 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పంట కాలువలకు 4000 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. వరద నీటి ప్రవాహం పెరగడంతో లంకల ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# విజయసాయిరెడ్డికి పూర్వ వైభవం

విజయవాడ, జూలై 28, (న్యూస్ పల్స్) విజయసాయిరెడ్డి రెండేళ్ల కిందటి వరకూ వైఎస్ఆర్‌సీపీలో నెంబర్ 2 స్థానంలో ఉండేవారు. తర్వాత ఏం జరిగిందో కానీ ఢిల్లీకే పరిమితమవుతూ వస్తున్నారు. తాజాగా ఆయన ఏపీ రాజకీయాల్లో కీలకమయ్యారని చెబుతున్నారు. ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి నెల్లూరు, బాపట్ల, నరసరావుపేట జిల్లాలకి రీజనల్ కోఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డిని జగన్ నియమించినట్లుగా వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన చేయలేదు కానీ..ఆయన మత్రం పనిలోకి దిగిపోయారని అంటున్నారు. ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి నెల్లూరు, బాపట్ల, నరసరావుపేట జిల్లాలకి రీజనల్ కోఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డికి జగన్ బాధ్యతలిచ్చినట్లుగా చెబుతున్నారు. నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ పదవికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్ ఇటీవలడి రాజీనామా చేశారు. ప్రకాశం జిల్లా బాధ్యతలు బాలినేనికి అప్పగించకుండా విజయసాయిరెడ్డిని వైసీపీ అధిష్టానం తెరపైకి తెచ్చింది. వైఎస్ జగన్ నమ్మే అతి కొద్ది మందిలో సాయిరెడ్డి మొదటి వ్యక్తని వైసీపీ శ్రేణులు చెప్పుకుంటూ ఉంటాయి. పైగా రాజకీయంగా ఆయనకు అపార అనుభవమే ఉందని.. వీటన్నింటికీ మించి ఎలాంటి నేతల మధ్య విబేధాలున్నా ఒకట్రెండు సమావేశాలతోనే కలిపేసే సత్తా కలిగి ఉన్న నేత అని అభిమానులు, అనుచరులు చెప్పుకుంటూ ఉంటారు. అందుకే ఈయనైతేనే ఈ మూడు జిల్లాల ఎమ్మెల్యేలు, ద్వితియ శ్రేణి నేతలను సమన్వయం చేసుకోగలరని సీఎం విశ్వసిస్తున్నారట. ఈ క్రమంలోనే విజయసాయిరెడ్డి చేతికి జగన్ ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి నెల్లూరు, బాపట్ల, నరసరావుపేట జిల్లాల పగ్గాలిచ్చేశారు.నిజానికి గత ఫిబ్రవరిలో అనుబంధ విభాగాల రాష్ట్ర సమన్వయ కర్తగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిని నియమించారు. ఇంచార్జ్ గా విజయసాయిరెడ్డి ఉన్నారు. ఆయన కింద కో ఇన్ఛార్జిగా చెవిరెడ్డి ఉన్నారు. ఇప్పుడు సాయిరెడ్డిని పక్కకు తప్పించి చెవిరెడ్డికి బాధ్యతలు అప్పగించినట్లయిందన్న వాదన వినిపిస్తోంది. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా బాధ్యతల నుంచి సాయిరెడ్డిని తప్పించి సజ్జల కుమారుడికి ఇచ్చేశారు. ఇప్పుడు ఈ కోఆర్డినేటర్ పదవి నుంచి సాయరెడ్డిని పక్కన పెట్టడం వైఎస్ఆర్‌సీపీలో కూడా చర్చనీయాంశం అవుతోంది. ప్రస్తుతం విజయసాయిరెడ్డికి పార్టీలో ఎలాంటి బాధ్యతలు లేవు.ఇప్పుడు హఠాత్తుగా ఆయనకు నాలుగు జిల్లాల పదవి ఇచ్చారు. ఇటీవల విజయసాయిరెడ్డిని సీఎం జగన్ పిలిపించుకుని గతంలో మాదిరిగా పార్టీ బాధ్యతలు తీసుకోవాలని సూచించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో విజయసాయిరెడ్డి అవసరం పార్టీకి ఎంతో అవసరం ఉందని జగన్ గుర్తించారని అంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ పదవులు ఎవరెవరికి ఇవ్వాలనే విషయమై విజయసాయిరెడ్డి కసరత్తు ప్రారంభించారని అంటన్నారు.

# నందిగామ వద్ద ‘మున్నేరు’ పరవళ్లు

నందిగామ: భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణా జిల్లా నందిగామ వద్ద మున్నేరు వాగు పరవళ్ల తొక్కుతోంది. నందిగామ పట్టణంతో పాటు కంచల, పెండ్యాల గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయయ్యాయి.నందిగామలోని పాత బస్టాండ్ వెనుక ప్రాంతం, కుమ్మరి బజార్, రైతుపేట డౌన్, కువార్ స్వామి నగర్‌లోకి వరద పోటెత్తింది. ఇళ్లలో వరద రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.నందిగామ మున్నేరు వంతెన పైనుంచి వరదను వీక్షించేందుకు



సందర్శకులు భారీగా తరలివస్తున్నారు. కుటుంబ సభ్యులతో సహా బ్రిడ్జి పైనుంచి వరదలు చూస్తూ ఫొటోలు దిగుతున్నారు. కొంతమంది సెల్ఫీలు తీసుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మున్నేరు వంతెన రద్దీ నెలకొంది.హైదరాబాద్-విజయవాడ హైవేపై వరద.. భారీగా నిలిచిపోయిన వాహనాలురద్దీగా నందిగామ-మధిర రోడ్డువిజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఐతవరం వద్ద మున్నేరు వరద ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిపివేశారు. నందిగామ నుంచి మధిర మీదుగా విజయవాడ వైపు వాహనాలను మళ్లించారు. దీంతో నందిగామ నుంచి మధిర వెళ్లే రోడ్డు వాహనాలు రాకపోకలతో కొద్దిగా మారింది. భారీగా కార్లు, లారీలు, ద్విచక్ర వాహనాలు ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్‌కి అంతరాయం కలుగుతోంది.

# 29 నుంచి రొట్టెల పండుగ

నెల్లూరు, జూలై 28, (న్యూస్ పల్స్) మత సామరస్యానికి ప్రతీకగా జరిగే రొట్టెల పండుగ గురించి ఎప్పుడైనా విన్నారా ?. అయితే దీని గురించి తెలుసుకోవాల్సిందే. ఈ పండగ కోసం రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా అక్కడకు భక్తులు క్యూ కడుతుంటారు. అలా అని నిత్యం అక్కడ ఈ పండుగలు జరగవు. ఏడాదిలో ఐదు రోజులు మాత్రమే ఈ వేడుకలు జరుగుతుంటాయి. రొట్టెలు తింటే కోరిన కోర్కెలు తీరుతాయా? అంటే అవుననే అంటున్నారు అక్కడి భక్తులు. కోరిన కోరికలు కోరుకుంటూ రొట్టెలు పట్టుకునే వారు కొందరైతే? కోరిక తీరిన తర్వాత రొట్టె వదిలే వారు మరి కొందరు. ఇదేదో ఒక ప్రాంతానికి పరిమితమైన రొట్టెల పండుగ కాదు.. దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు రొట్టెలు పట్టుకునేందుకు అక్కడికి వస్తారు. భక్తివిశ్వాలతో అమరవీరుల సమాధులను దర్శించుకొని రొట్టెలు మార్చుకుంటారు.మతసామరస్యానికి, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న రొట్టెల పండుగ నెల్లూరు లో ఈనెల 29 నుంచి ఐదు రోజుల పాటు జరగనుంది. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే ఈ పండుగ విశేషాలు ఓ సారి చూద్దాం. మతసామరస్యానికి ప్రతీకగా అయిన ఆ పండుగను.. రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా దేశ, విదేశాల నుంచి ఆ మతం, ఈ మతం అని తేడా లేకుండా అందరూ కలిసి వచ్చి కోరిన కోర్కెల రొట్టెలు మార్చుకోవడం శతాబ్దాల కాలం నుంచి ఆనవాయితీగా వస్తోంది. చదువు రొట్టె, ఆరోగ్య రొట్టె, సంతాన రొట్టె, వివాహ రొట్టె ఇలా 12 రకాల కోర్కెలకు సంబంధించిన రొట్టెలు అక్కడ ప్రత్యేకం. గతంలో ఆస్కార్ విజేత ఏఆర్ రెహ్మాన్ కూడా రొట్టెల పండగకి వచ్చి రొట్టెలు స్వీకరించారు. ఈ ఏడాది భారీ ఏర్పాట్లతో అత్యంత వేడుకగా రొట్టెల పండగ నిర్వహించాలని అధికారులు సిద్ధమయ్యారు. ఏటికేడు భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రులు కూడా రొట్టెల పండుగకు వచ్చి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రొట్టెలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి.అసలు నెల్లూరులో రొట్టెల పండుగ ఎలా మొదలైంది ఆర్కాటు నవాబుల కాలంలో నెల్లూరు చెరువు వద్ద రజకులు బట్టలు ఉతికేవారు. ఈ సందర్భంలో రజకులైన భార్యాభర్తలు చెరువులో బట్టలు ఉతుకుతుండగా పొద్దు పోవడంతో అక్కడే నిద్రపోయారు. రజకుని భార్యకు అక్కడ సమాధులైన బారాషహీద్‌లు కలలోకి వచ్చి ఆర్కాటు నవాబు భార్య అనారోగ్యంతో బాధపడుతుంది.. సమాధుల పక్కనున్న మట్టిని తీసుకెళ్ళి ఆమె నుదిటిపై రాస్తే కోలుకుంటుందని చెప్పారు. ఉదయాన్నే భార్యభర్తలిద్దరు గ్రామంలోకి వెళుతుండగా ఆర్కాటు నవాబు భార్య అనారోగ్యంతో బాధపడుతుంది ఆమెకు సరైన వైద్యం చేసినవారికి విలువైన బహుమతి అందజేస్తామని దండోరా వేయిస్తుంటారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రజకుడు తన భార్యకు కలలో వచ్చిన విషయాన్ని నవాబు ఆస్థానంలో వున్న వారికి వివరిస్తారు. దీంతో రాజు తన అనుచరులను నెల్లూరు చెరువు వద్దకు పంపి అక్కడి మట్టిని తెప్పించుకుని రాజు భార్య నుదుటిపై పూస్తారు. వెంటనే ఆమె ఆరోగ్యం కుదుట పడుతుంది.దీంతో ఆ రాజుకు పట్టలేనంత సంతోషంతో తన భార్యతో కలసి నెల్లూరులోని స్వర్ణాల చెరువు సమీపంలోని సమాధుల వద్దకు వచ్చి బారాషహీదులకు ప్రార్థనలు చేసి, తమ వెంట తెచ్చుకున్న రొట్టెల్లో కొన్నింటిని అక్కడి వారికి పంచుతారు. అలా అప్పటి నుండి ఈ రోజు వరకు ఆ ఆనవాయితీ ప్రకారం రొట్టెల మార్పు జరుగుతోంది. కోర్కెలు తీరిన వారు రొట్టెలను తీసుకుని దర్గా వద్ద చెరువులో తడిపి మరొకరికి ఇవ్వడం, కోర్కెలు కోరుకునే వారు వాటిని తీసుకోవడం అప్పటి నుంచి ఆచారంగా వస్తుంది. ఇలా ఆ విధంగా రొట్టెలు మార్పు చేసుకోవడం అది రొట్టెల పండుగగా మారింది. అప్పట్లో ఈ పండుగను మొహరం నెలలో ఒక్కరోజు మాత్రమే జరుపుకునేవారు. కాలగమనంలో భక్తుల తాకిడి ఎక్కువై కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొంటుండంతో ఈ పండుగను ఐదు రోజులు జరుపుకుంటున్నారు.నెల్లూరు నగరంలోని భారా షాహిద్ దర్గా రొట్టెల పండగ కోసం సిద్ధం అయింది. ఐదు రోజుల పాటు జరిగే ఈ రొట్టెల పండగకు సంబంధించి అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వర్ణాల చెరువును విద్యుద్దీపాలతో అలంకరించారు.

# ఆసుపత్రిలో రోబోటిక్ సేవలు

విజయవాడ, జూలై 28, (న్యూస్ పల్స్)వైద్య రంగంలో సరికొత్త అధ్యాయం దిశగా అడుగులు వేసింది విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్. అడ్వాన్స్ టెక్నాలజీ రోబో తో వివిధ విభాగాల్లో వైద్యసేవలను అందించనుంది. ఫలితంగా సంక్లిష్ట సర్జరీలు కూడా సులభతరం కానున్నాయి. ఈ మేరకు గురువారం రాష్ట్ర గవర్నర్ కొత్త రోబో సేవలను ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ వైద్యరంగానికి విశిష్ట సేవలందించిన మణిపాల్ హాస్పిటల్ విజయవాడ మరో సరికొత్త అధ్యాయానికి తెరతీసింది. నాల్గో తరానికి చెందిన డా విన్స్కీ రోబోను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రోబోను ఏపీ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ... వైద్యరంగంలో మరోకొత్త చరిత్రకు మణపాల్ హాస్పిటల్ తెరతీసిందని చెప్పారు. రొబోటిక్ అసిస్టెడ్ సర్జరీ తో ఆంధ్రప్రదేశ్ వైద్యరంగం మరో కీలక మైలురాయిని అందుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని తెలిపారు. మణిపాల్ హాస్పిటల్స్ వారు ప్రవేశపెట్టిన ఈ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ అడ్వాన్స్ మెంట్ అనేది ఏపీ ఆరోగ్య సంరక్షణ సాంకేతికతలో ఒక గొప్ప ముందడుగు అని స్పష్టం చేశారు. రోబోటిక్ సర్జరీతో రోగులకు కచితత్వం ఉంటుందని చెప్పుకొచ్చారు. రోగులు త్వరగా కోలుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ సాంకేతిక ఆవిష్కరణతో శస్త్రచికిత్సా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయన్నారు. ఇలాంటి సాంకేతిక ఆవిష్కరణలతో భారతదేశ వైద్య చరిత్రలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందని గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు.మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ డా. సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ... విజయవాడ పరిసర ప్రాంతాల్లోని వైద్యరంగంలో అత్యాధునిక వైద్య సాంకేతికతను ముందుకు తీసుకురావలన్నదే మణిపాల్ హాస్పిటల్ విజయవాడ లక్ష్యమని తెలిపారు. అత్యంత నైపుణ్యతగల సర్జన్స్, పోస్ట్ ఆపరేటివ్, రీ హాబ్ కేర్ నిపుణుల బృందంతో అత్యున్నత ప్రమాణాల వైద్యసేవలను అందించడానికి తాము అంకితభావంతో ఉన్నామని తెలిపారు. భారతదేశంలో డా విన్స్కీ (4వ తరం) సిస్టమ్స్ సర్జికల్ టెక్నాలజీలో అత్యాధునికమైనదని, దీనిని హాస్పిటల్ నందు నెలకొల్పామని తెలిపారు. ఈ



సాంకేతిక అధ్భుతం అన్ని వర్గాల ప్రజలు అత్యున్నత వైద్యసేవలు పొందడానికి తోడ్పడుతుందని గుర్తు చేశారు.సంక్లిష్టమైన కేసులు నిర్వహించడానికి ఇది సర్జన్లకు తోడ్పడుతుంది. దాయ శస్త్ర చికిత్సా విధానంలో గల పరిమితులను అధిగమించడానికి మరియు కష్టతరమైన శస్త్రచికిత్సలను నిర్వహించే సర్జన్స్ యొక్క సామర్ధ్యాన్ని పెంచడానికి ఇది ఉద్దేశించబడింది. సర్జికల్ ఆంకాలజి, సర్కిల్ గ్యాస్రో ఇంటెసినల్, బేరియాట్రిక్, యూరాలజి, థొరాసిక్, జనరల్సరరీ, గెనకాలజి మరియు ఇంకా ఎన్నో స్పెషాలటీస్ విభాగాలలో రొబోటిక్ అసిస్టెడ్ సర్జరీలు నిర్వహించబడతాయి. రొబోటిక్ అసిస్టెడ్ సర్జరీ ద్వారా లాభాలు ఎన్నో ఉన్నాయి.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా




ఎమ్మిగనూరు టౌన్ జూలై 28 విభారె న్యూస్:-గత తొమ్మిది నెలలుగా గ్రామాలలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సంస్థ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు యు వీరేష్ తిమ్మ గురుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు రాక అర్ధాకాలితో బతుకుతున్నారని వీరికి వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో 202 మంది గ్రీన్ అంబాసిడర్లు ఇంటింటికి వెళ్లి తడిచెత్త, పొడి చెత్త లను సేకరిస్తు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారన్నారు. నెలకు రూ 6000 చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తుంటే గత తొమ్మిది నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి విజయేంద్ర, దాదావలి, మునిస్వామి ,సుంకన్న తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా డి. దామోదర్.

**- దామోదర్ కు నియామక పత్రం అందజేసిన ఎన్ సుధాకర్ బాబు.**



కర్నూలు జూలై 28 విభారె న్యూస్. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా డి దామోదర్ ను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం.సుధాకర్ బాబు నియమించారు. దామోదర్ కర్నూలు నగరానికి చెందిన జిల్లా ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు గత డిసిసిల కార్యవర్గంలో ఎన్నో సంవత్సరాలు కార్యదర్శిగా పనిచేసిన డి రాముడు కుమారుడు. రాముడు విజ్ఞప్తి మేరకు ఆయన సేవలకు గుర్తింపుగా రాముడు కుమారుడికి సుధాకర్ బాబు ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం దామోదర్ మాట్లాడుతూ మా కుటుంబం కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలకు గుర్తింపుగా మా మీద నమ్మకంతో నాకు పదవి ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కి మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు కి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తామని జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేసి రాబోవు ఎన్నికలలో రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ సి బజారన్న, మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల,డిసిసి సహాయ కార్యదర్శి ఇండ్లూరి లాజరస్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు నుండి వెళ్ళు కోసిగి రహదారికి మోక్షమెప్పుడో..

ఎమ్మిగనూరు జూలై 28 విభారె న్యూస్.ఎమ్మిగనూరు నుండి కోసిగి కి వెళ్ళు ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా తయారవుతున్నది. రహదారిలో అడుగుకో గుంతలాగా అస్తవ్యస్తంగా మారింది. రహదారి ఇంత అధ్వానంగా మారిన పాలకులుగాని, సంబంధిత అధికారులు కానీ పట్టించుకోవటం లేదు. ఈ రహదారిపై ప్రయాణం నరక ప్రాయంగా మారిందని, బస్సు డ్రైవర్ల పరిస్థితి అయితే అగమ్య గోచరంగా ఆ రోడ్డుకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉన్నదని, ప్రయాణికులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. కోసిగి, మాలపల్లి, కంబళదిన్నె, జాలవాడి వగరూరు, తిమ్మాపురం కంబదహాల్, బాపురం, హెచ్. మురవని గ్రామాల ప్రజలు రహదారిలో వెళ్లడానికి జంకుతున్నారు. త్వరలో రాబోతున్న



శ్రావణమాసంలో ఉరుకుంద దేవస్థానం లో శ్రావణమాస ఉత్సవాలు జరుగుతాయి. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని, శ్రావణమాసంను దృష్టిలో పెట్టుకుని అధికారులు త్వరలో రోడ్డు వేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## స్త్రీ శిశు సంక్షేమ శాఖ నందు ఏసీడీపీఓ ఉషా మేడం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇన్చార్జి ఉమామహేశ్వరి గార్లకు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ వినతి





కర్నూలు, జులై 28విభారె న్యూస్ :జిల్లా ప్రతినిధుల బృందం జై .లలిత. ఆర్ సుగుణమ్మ ఎన్ సులోచనమ్మలు నిన్నటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు ఎఫ్ ఆర్ ఎస్ ఫేస్ రికగ్నిషన్ సిస్టం లో వర్కరు హెల్పర్ ఐరిస్ ఐడెంటిఫికేషన్ గవర్నమెంట్ ఇచ్చిన మొబైల్ లో చెయ్యాలని పై అధికారులు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు ప్రభుత్వం ఇచ్చిన మొబైల్స్ పనిచేయడం లేదు కానీ పై అధికారులు గంట గంటకు మెసేజ్లు పెట్టి నాలుగో తేదీ నుండి గర్భవతులకు బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు .మరియు క్రొత్త మొబైల్ లో రిజిస్ట్రేషన్లు కావటం లేదు. మరి మొబైల్ ఈ విధంగా ఉంటే ఏ విధంగా పనిచేయాలో సంబంధిత అధికారులు పునరాలోచించి వర్కర్స్ కి హెల్పర్స్కు పని అప్పచెప్పేటప్పుడు పూర్తిస్థాయిలో మొబైల్స్ పనిచేసే విధంగా ఉంచాలని మొబైల్స్ కు సంబంధించిన వారితో మొబైల్స్ అన్ని పనిచేసే విధంగా చేయించాలని, మరి ఈ పనులన్నీ చేయాలంటే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అంతవరకు తెలంగాణ మాదిరిగా తక్షణమే వేతనాలు పెంచాలని లేనిపక్షంలో, ఈ పనులన్నీ చేయటం కుదరదని వినతిపత్రంలో తెలియజేయడం జరిగింది. మరియు నాలుగు నెలల నుండి బిల్స్ లేక వేతనాలు సకాలంలో రాక సెంటర్ల నిర్వహణ కుటుంబ నిర్వహణ చాలా ఇబ్బంది అవుతుందని వారు తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి టి ఎల్ డి ఎ లు లేక పదేపదే సమావేశాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని వారు తెలియజేశారు. తక్షణమే సంబంధిత అధికారులు వేతనాలు పెంచుతూ పై సమస్యలను పరిష్కరించిన యెడల వర్కర్స్ పనిచేయడం సులభతరం అవుతుందని వారు తెలియజేశారు.

## హోంగార్డ్ కుటుంబానికి 30 లక్షల చెక్కు

**యాక్సిస్ బ్యాంక్ వారు జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా అందజేత**



నంద్యాల మా ప్రతినిధి జూలై 28 విభారె న్యూస్ :-నంద్యాల పట్టణంలో సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్, భర్మశాల,నంద్యాల టౌన్ నందు పనిచేస్తున్న గుండంపాడు గ్రామం, సిరివెళ్ల మండలంనకు చెందిన కుమ్మరి.రాజశేఖర్ ఊఉ- 324 వా/సి. నరసింహులు, వయస్సు 41 సంవత్సరాలు పై సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ వద్ద కొంతమంది వ్యక్తులు మద్యం సేవిస్తుండగా ఇక్కడ మద్యం సేవించవద్దు అని రాజశేఖర్ అభ్యంతరం వ్యక్తం చేయగా వారు తనపై దాడి చేసి, హత్య చేయాలనే ఉద్దేశంతో గేటుపై విసిరి, అంతర్గతంగా గాయపరిచగ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చనిపోయిన కుమ్మరి.రాజశేఖర్ కుటుంభానికి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండుటకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ .రఘువీర్ రెడ్డి గారు అతని కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన బెన్ఫిట్స్ అందించి మరియు రాజశేఖర్ భార్యకు నంద్యాల యూనిట్ నందు హోంగార్డ్ గా ఉధ్యోగము ఇవ్వడం జరిగింది.అనంతరం ఈ రోజు కుమ్మరి.రాజశేఖర్ గారు నంద్యాల యాక్సెస్ బ్యాంక్ నందు శాలరి పాకేజీ అకౌంట్ కలిగి ఉన్న కారణంగా బ్యాంకు వారు శాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ ద్వారా 30 లక్షల రూపాయల చెక్కును మరియు అతనికి కూతురు ఉన్న కారణంగా అదనంగా 08 లక్షల రూపాయలను మొత్తం 38,00,000/- రూపాయలను నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి గారి చేతుల మీదుగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో భాదిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారి తో పాటు హోంగార్డ్ కమాండెంట్ .మహేష్ కుమార్ ,అడిషనల్ ఎస్పీ ఉ.వెంకట రాముడు ,ఆర్మూడ్ రిజర్వ్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ,ఎ ఆర్ డిఎస్పీ రంగముని నంద్యాల బ్యాంకు నుండి డి. మధుబాబు ,పి .శశికుమార్ , కృష్ణమోహన్ ,భ్రమరనాధ్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

**జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్**



నంద్యాల మా ప్రతినిధి జూలై 28 విభారె న్యూస్ :-పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్, కలెక్టర్ గారి సతీమణి శ్రీమతి తమీమ్ అన్సారియాలు మొక్కలు నాటి నీళ్లు పోసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. జిల్లా అంతటా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పచ్చదనం పెంపొందించేందుకు ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సోషల్ ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. పచ్చదనం పెరిగినప్పుడే గాలిలో ఆక్సిజన్ పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రామచంద్ర రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖాధికారి నాగరాజు, డిఎఫ్ఓ ఎన్డికె ప్రసాద్, ఎంపీడీవో సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు జల్ జీవన్ మిషన్ పై అవగాహన కల్పించిన జిల్లా కోఆర్డినేటర్ బి.లక్ష్మి నారాయణ.



ఎమ్మిగనూరు జూలై 28 విభారె న్యూస్.గ్రామాల్లో త్రాగు నీరు, పారిశుద్యం పై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన అవసరం అని జల్ జీవన్ మిషన్ జిల్లా ఐఈసీ కో- ఆర్డినేటర్ బి. లక్ష్మీనారాయణ అన్నారు. జల్ జీవన్ మిషన్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం, ఎమ్మిగనూరు మండలంలో స్థానిక ఐ.సి.డి.స్ కార్యాలయం నందు అంగన్వాడి కార్యకర్తల సెక్టార్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన అంగన్వాడీ కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సి.డి.పి. ఓ. శ్రీమతి. సమీరున్నిసా బేగం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జల్ జీవన్ మిషన్ జిల్లా సమన్వయకర్త ఐ.ఈ.సి బి. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ దానికి సంబంధించిన లక్ష్యాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామ నీరు పారిశుధ్య కమిటీలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర గురించి,నీటి నాణ్యత కమిటీలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర గురించి, అందుబాటులో ఉన్న నీటి నాణ్యత పరీక్షల కిట్ గురించి,చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పారిశుధ్యత గురించి అదేవిధంగా నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహణ కల్పించారు. అంతేకాకుండా మనిషి ఆరోగ్య వ్యవస్థ పై నీటికి ఉన్నటువంటి ముఖ్యపాత్రను వివరిస్తూ గ్రామాల్లో నీటి నాణ్యత పరీక్షలు చేయించడంలో భాగస్వాములై మహిళలు మరియు ప్రజల ఆరోగ్యం కొరకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. శ్రీమతి సమీరున్నిసా బేగం, సూపర్ వైజర్ శ్రీమతి.ప్రీతి మరియు 27 అంగన్వాడీ కేంద్రాల అంగన్వాడీ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హోటల్ బేకరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.(ఏఐటీయూసీ ).



కర్నూలు, జులై 28విభారె న్యూస్ :కర్నూలు హోటల్ బేకరీ లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పని భద్రత కార్మికులకు కల్పించాలని శుక్రవారం నాడు గౌరవ కార్మిక శాఖ అధికారి డీసీఎల్ బి. వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ నగర సెక్రటరీ జి చంద్రశేఖర్ హోటల్ బేకరీ కార్మికులు వినతి పత్రం సమర్పించారు .వారు మాట్లాడుతూ . హోటల్ బేకరీ కార్మికులు పనిచేసేటప్పుడు గ్యాస్ ఫైర్ కావడం వేడివేడి పదార్థాలు వేడి నూనె ప్రమాదాలు ఇలాంటివి జరిగినప్పుడు హోటల్ బేకరీ యాజమాన్యం వారు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. మరియు పనిచేసే చోట లేబర్ యాక్ట్ ప్రకారం గా వీరికి ఈ ఎస్ ఐ పి ఎఫ్ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నప్పటికీ ఓనర్స్ కార్మిక చలనాలు కట్టడంలోనిర్లక్ష్యం వహిస్తున్నారు. కార్మికులకు అందవలసిన ప్రయోజనాలు రాలేక నష్టపోతున్నారు. తక్షణమే వీరిని దృష్టిలో పెట్టుకొని హోటల్ అండ్ బేకరీ యాజమాన్యం వారితో "జాయింట్ మీటింగ్" ఏర్పాటు చేయాలని గౌరవ డీసీఎల్ గారిని కోరడమైనది. ఈ కార్యక్రమంలో హోటల్ బేకరీ వర్కర్స్ నాయకులు. జి. పురుషోత్తం టి. రామాంజనేయులు. ఆనందు. రంగనాయకులు. అయ్యన్న. మరియు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే

**.....జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి**



నంద్యాల మా ప్రతినిధి జూలై 28 విభారె న్యూస్ :-మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్షా మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమా దాలను నివారించడానికి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి వారి అదేశాలమేరకు జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ ల పరిదిలలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. నంద్యాల ట్రాఫిక్ పోలీస్ వారు నిన్న నంద్యాల ట్రాఫిక్ సిఐ శ్రీ షేక్.ఇస్మాయిల్ ఆధ్వర్యం లో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించగా (నలుగురు)వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నదిపుతు పోలీస్ వారి తనిఖీలో దొరికినారు.శుక్రవారం కోర్ట్ లో వారిని హాజరు పెట్టగా గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఆర్.రాంభూపాల్ రెడ్డి గారు మద్యం తాగి వాహనాలు నడిపి నలుగురికి జైలు శిక్ష విధించారు.

## ఓర్వకల్లు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్.

కర్నూలు జిల్లా 28 విభారె న్యూస్. ఓర్వకల్లు పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.పోలీసు స్టేషన్ రికార్డులను,వరిసరాలను పరిశీలించారు.పోలీసులు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని,వరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.న్యాయం కోసం పోలీసుస్టేషన్ ను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి చట్ట ప్రకారం న్యాయం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట కర్నూలు రూరల్ సిఐ శ్రీనివాస రెడ్డి , ఓర్వకల్లు ఎస్సై రాజా రెడ్డి ఉన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190